
# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 06 ఫిబ్రవరి 2022


# జనసేనతో నా ప్రయాణం ...

**జనసేనతో నా ప్రయాణం ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న మన జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, NRI టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక!!**



**కొండా పవన్ కుమార్** (తెలంగాణ జనసేన స్టూడెంట్ వింగ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ) **గారితో జనసేనతో నా ప్రయాణం ...**

టీం శతఘ్నిన్యూస్: కొండా పవన్ కుమార్ గారు, నమస్తే అండీ .
కొండా పవన్ కుమార్: ఒక జనసైనికుడుగా పనిచేస్తూ పవన్ కళ్యాణ్ సార్ మీ పేరును ప్రస్తావించే స్థాయికి ఎదిగి తెలంగాణ జనసేన స్టూడెంట్ వింగ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైనందుకు అభినందనలు. నమస్తే అండి, కృతజ్ఞతలు

టీం శతఘ్నిన్యూస్: మీ గురించి చెప్పండి?
పవన్ కుమార్: నా పేరు కొండా పవన్ కుమార్, నాకు నాన్న గారు లేరు, అమ్మ గృహిణి, అన్నయ్య జాబ్ చేస్తున్నాడు. మాది ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబం.

టీం శతఘ్నిన్యూస్: పవన్ కళ్యాణ్ గారి ఫ్లెక్సీ కి చెమట పడితేనే తుడిచేసే మీరు రాజకీయాలకి పట్టిన మురికిని ఎలా వదిలించాలి అనుకుంటున్నారు?
పవన్ కుమార్: పవన్ కళ్యాణ్ గారి ఆశయ సిద్ధాంతాలు లోనే మేము నడుస్తున్నాము. పవన్ కళ్యాణ్ గారు అధికారంలోకి వస్తే రాజకీయాల్లో కి పట్టిన మురికి కచ్చితంగా వదిలి, రాజకీయ ప్రక్షాళన జరుగుతుంది.



టీం శతఘ్నిన్యూస్: మీరు రాజకీయాల్లోకి రావడానికి గల కారణం?
పవన్ కుమార్: నేను ఈరోజు ఇలా మాట్లాడుతున్నాను అంటే, ఈరోజు నన్ను మీరు ఇలా ఇంటర్వ్యూ చేస్తున్నారు అంటే, అది కేవలం పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన ప్రోత్సాహమే. ఈరోజు ఫలానా కొండ పవన్ కుమార్ ఐడెంటిపై అయ్యాడు అంటే కేవలం సార్ వల్లే. పవన్ కళ్యాణ్ సార్ మాటలు నన్ను ఎంతో ప్రభావితం చేశాయి, ప్రజలకి ఏదో ఒకటి చెయ్యాలి అనే తపన. అదే మా ఫ్రెండ్స్ తిరుగుతారు బండ్లు మీద సరదాగా అందరితో మాట్లాడుతూ ఉంటారు, నాకు కూడా వెళ్లాలి అనిపించేది కానీ నేను వెళితే మా అమ్మకి , పార్టీకి చెడ్డపేరు వస్తుంది ఫలానా వ్యక్తి పార్టీలో ఇలా తిరుగుతున్నాడు ఇలా చేస్తున్నాడని అంటారు, కానీ నాకు పవన్ కళ్యాణ్ గారు నేర్పించిన టువంటి క్రమశిక్షణ నన్ను ఈ రోజు ఇలా నిలబెట్టింది. ఈరోజు నన్ను మీరు ఇలా ఇంటర్వ్యూ చేస్తున్నారు అంటే దానికి కేవలం జనసేన పార్టీ ఏ కారణం, ఇది కేవలం జనసేన పార్టీతో మాత్రమే సాధ్యమని నేను పార్టీతో కమిట్ మెంట్ గా ఉంటున్నాను.

టీం శతఘ్నిన్యూస్: మీరు లీడర్ గా ఎదగడానికి గల కారణాలు చెప్తారా?
పవన్ కుమార్: నేను లీడర్ గా ఎదిగానంటే నాకే ఆశ్చర్యంగా ఉంది. నాకు 17 సంవత్సరాలు ఉన్నప్పుడు గుంటూరులో ఒక మహాసభ జరిగింది, అంటే జనసేన పార్టీ ఫార్మేషన్ డే జరిగింది. ఆ సభకి నేను బస్ ఇన్చార్జిగా చేశాను , భద్రాచలం నుంచి గుంటూరు ఒక 60 మంది జనసైనికులని బస్ మీద తీసుకు వెళ్ళాను. నాకు అప్పుడు రామ్ తాలూరి సార్, సోషల్ మీడియా ఇంచార్జ్ శతఘ్ని టీమ్ కి, రామ్ సార్ వాళ్ళు బస్సులు పెట్టించారు, వాళ్ల మావయ్య గారు వాళ్ళు మా ఇంటికి వచ్చి చూశారు, చిన్న పిల్లల్ని తీసుకువస్తారు ఈ అబ్బాయి కి ఇంత పెద్ద బాధ్యత ఇవ్వడం అవసరమా అని వెనకంజ వేశారు. కానీ నేను అప్పటికే సైకిల్ యాత్ర చేశాను. హైదరాబాద్ లో సైకిల్ తొక్కుతూ పవన్ కళ్యాణ్ సార్ ఇంటికి వెళ్ళాను, ఆ కమిట్మెంట్ ని చూసి నాకు ఈ బాధ్యత అప్పగించారు. నా బస్సులో సరిపోక వేరే బస్సు లో కొత్తగూడెంలో కొంతమందిని ఎక్కించాను. నాకు ఆ వయసులోనే ఆ బాధ్యతలు అప్పగించారు. అదే ఇతర పార్టీలలో అయితే కేవలం డబ్బు ఉన్న వాళ్లకి మాత్రమే అలాంటి అవకాశాలు వస్తాయి. కానీ జనసేన పార్టీలో నా కమిట్మెంట్ ని, వర్క్ ని చూసి నాకు ఈ బాధ్యత అప్పగించారు. పవన్ కళ్యాణ్ గారు ఎమ్మెల్యేగా గాజువాక లో పోటీ చేసినప్పుడు నేను అక్కడ 9 రోజులు ప్రచారం కూడా చేయడం జరిగింది. అక్కడ జెడి లక్ష్మీనారాయణ గారు మరియు వారి సతీమణి కూడా కలవడం జరిగింది. ఆ తొమ్మిది రోజులు అక్కడే స్టే చేసి ప్రచారం చేయడం జరిగింది.



టీం శతఘ్నిన్యూస్: మీరు ఇలాంటి ప్రచారాలు చేయడం వల్ల లీడర్ గా ఎదిగారు అని భావిస్తున్నారా?
పవన్ కుమార్: లేదు. నేను ఇక్కడ ఉన్న సమస్యలని ఎమ్మార్వో గారు, కలెక్టర్ గారి దగ్గరికి తీసుకువెళ్లడం.అలాగే కాలేజీ సమస్యలపై మాట్లాడడము లేక ఎక్కడ ఏటువంటి సమస్య ఉన్నా వాటిపై గళం ఎత్తడం, ఆ సమస్యలపై పరిష్కారం వచ్చే వరకు పోరాటం చేయడం. అలాగే ఎప్పటికి అప్పుడు పార్టీ కార్యక్రమాలు చేపట్టడం వల్ల , జనసేన పార్టీ నా కష్టాన్ని గుర్తించి నాకు ఇంతటి బాధ్యతను అప్పగించింది.

టీం శతఘ్నిన్యూస్: తెలంగాణలో కూడా స్టూడెంట్స్ చాలా ఇబ్బందులు పడుతుంటారు, వారికి మీరు ఏ విధంగా అండగా ఉండబోతున్నారు? ఇదివరకు ఎప్పుడైనా స్టూడెంట్స్ కోసం మీరు ఏమైనా పోరాటాలు చేశారా, తెలంగాణలో?
పవన్ కుమార్: తెలంగాణలో రీసెంట్ గా కొంతమంది ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. ఆ ఘటన జరిగిన తరువాత మేము ఖమ్మంలో కాలేజీలు బంద్ చేయించడం జరిగింది మరియు కలెక్టర్ గారి వద్దకు వెళ్లి లెటర్ ఇచ్చాము , వారికి ఎందువల్ల స్టూడెంట్స్ ఫెయిలయ్యారో వివరించడం జరిగింది, ఆ స్టూడెంట్స్ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు, ఆన్లైన్ క్లాసెస్ లో వారికి సరిగ్గా అర్థం కాకపోవడం వల్ల వారు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. అలాగే సాంకేతిక లోపాలు కూడా జరిగాయి దాని గురించి కలెక్టర్ గారికి వివరించి ,పిల్లల్ని తీసుకువెళ్లి 1000 మందితో కలిసి కలెక్టరేట్ ముందు కూర్చొని ధర్నా చేయడం జరిగింది. కలెక్టర్ గారు కూడా దానికి స్పందించారు. దాని రిసల్ట్ ఏ తెలంగాణ స్టూడెంట్ వింగ్ తరుపున పోరాటం చేయడం వల్లే ఈరోజు తెలంగాణ గవర్నమెంట్ వారిని అఫిషియల్ గా పాస్ చేయడం జరిగింది.

టీం శతఘ్నిన్యూస్: జనసేన పార్టీలో మీ లీడర్షిప్ స్టైల్ ఎలా ఉంటుంది?
పవన్ కుమార్: మాది ఒక మధ్యతరగతి కుటుంబం. తెలంగాణ గవర్నమెంట్ ఇప్పుడు నోటిఫికేషన్స్ విడుదల చేసేలా లేదు. నేను పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు పని చేయాలి అని డిసైడ్ అయ్యాను మా తల్లిదండ్రులను ఒప్పించాను. ఈ జీవితం జనసేన పార్టీకి అంకితం. ఇదే మాట నేను 2014లో చెప్పాను కానీ ఎవ్వరూ నమ్మలేదు, ఇదే మాట మళ్లీ 2017 లో కూడా చెప్పుకుంటూ వచ్చాను కానీ ఎవ్వరూ నమ్మలేదు, ఆవేశంగా మాట్లాడుతున్నాడు, అభిమానం ఉండి ఇలా మాట్లాడుతున్నాడు అనుకునేవారు. రాను రాను నా జర్నీ చూసి పెద్దలు కూడా అర్థం చేసుకున్నారు. నాకు డబ్బులు వద్దు ఏమి వద్దు కేవలం అన్నం పెట్టండి చాలు జనసేన పార్టీ కోసం ఎల్లప్పుడూ పని చేస్తాను.

**కొనసాగింపు తదుపరి పేజీలో...**

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 06 ఫిబ్రవరి 2022






టీం శతఘ్నిన్యూస్: జనసేన పార్టీలోకి వచ్చే యువ నాయకులకు మీరు ఇచ్చే సలహా?
పవన్ కుమార్: ప్రజా సమస్యలపై కొంచెం అవగాహన ఉండి , వాళ్లు కూడా నాయకులు అవ్వాలని నా కోరిక. ఇప్పుడు ఉన్న రాజకీయ వ్యవస్థలో కేవలం డబ్బులు ఉంటేనే రాజకీయం చేయగలం. ఇతర పార్టీలలో ఎక్కడ చూసినా గాని ఒక జిల్లా కార్యదర్శి , ఒక జిల్లా ప్రెసిడెంట్ , మండల నియోజకవర్గ స్థాయిలైనా అంతా డబ్బు తోనే ముడిపడి ఉంటుంది. అదే జనసేన పార్టీ దీనికి కచ్చితంగా విరుద్ధం, జనసేన లో కష్ట పడిన వాళ్ళకి, ఆ సమస్యపై పూర్తి అవగాహన ఉన్నవాళ్లకి జనసేన మంచి ప్లాట్ ఫామ్ కాబోతుంది. రాబోయే తరాలకి జనసేన పెద్దపీట వేస్తుంది. జెడ్ పి టి సి, ఎంపీటీసీ, ఎమ్మెల్యే కానీ మాలాంటి సామాన్య యువకులు 2024 తెలంగాణలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. చదువుకున్న యువతకు జనసేన లో మంచి అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఇతర పార్టీలలో జరుగుతున్న అవినీతిపై పోరాటం చేయడానికి జనసేన పార్టీ ఒక మంచి ప్లాట్ ఫామ్. జనసేన పార్టీ కులాలకి మతాలకి అతీతంగా పనిచేస్తుంది. రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి ఎవరికైనా ఉంటే వారికి జనసేన పార్టీ ఒక మంచి ప్లాట్ ఫామ్.




టీం శతఘ్నిన్యూస్: పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడు అంటూ ఉంటారు కేవలం పదవులు ఉంటేనే రాజకీయాలు చెయ్యలేమని, జనంలోకి ఆశయాలను తీసుకు వెళ్ళాలి అని అంటూ ఉంటారు, ఇది ఎంతవరకు నిజమంటారు?
పవన్ కుమార్: కచ్చితంగా పదవి అనేది కావాలి , ఎందుకంటే ఇప్పుడు మనం సొంత డబ్బులతో చేయాలి అన్నా, ఒకసారి పవన్ కళ్యాణ్ గారిని నల్గొండలో ఫ్లోరోసిస్ బాధితులను, ఆ విషయాల్లో బోర్లు వేస్తుంటే అడ్డుకున్నారు, అలాంటి శక్తిని అడ్డుకున్నారు. మా సొంత డబ్బులతో ప్రజలకి ఏమైనా చేద్దాం అన్నా ఇక్కడ లోకల్ నాయకులు అడ్డుకునే పరిస్థితి. కేవలం పదవి ఉంటేనే రేపొద్దున మనం ఏం చేయాలనుకున్నా చేసే పరిస్థితి. మాది మేజర్ గ్రామ పంచాయితీ, ఇక్కడ ఇప్పటికీ సరైన డ్రైనేజీ సంస్థ లేదు ఎందుకంటే అవినీతి పరిపాలకుల వల్ల, అడిగేవారు లేరు. సరైన నాయకత్వం, సమస్యలపై పరిష్కారం తెచ్చే యువ నాయకులు ఉంటే దానిని త్వరగా పరిష్కరించవచ్చు అని నేను భావిస్తున్నాను. పదవి అనేది ఖచ్చితంగా కావాలి, ఉంటే ఇంకా ఎక్కువ చేయొచ్చు అని నా అభిప్రాయం.

టీం శతఘ్నిన్యూస్: ఆవేశంతో అభిమానులని జనసైనికులు గా మారాలి అంటే మీరు ఏం చేయ్యాలి అనుకుంటున్నారు?
పవన్ కుమార్: సొంత మీడియా అనేది జనసేన పార్టీకి లేక, కొంతమందికి సరైన అవగాహన లేదు. చాలామంది సినిమాలకే పరిమితులు అయిపోతున్నారు, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ఒకసారి అర్ధం చేసుకుని, వారికి సరైన దారి చూపించే వారు, సరైన శిక్షణ తరగతులు పెడితే బాగుంటుంది అని అని నా అభిప్రాయం. తెలంగాణలో 2014 ఎన్నికల్లో పోటీలు సరిగ్గా చెయ్యలేదు. 2-3 MP స్థానాల్లో పోటీ చేశారు, MLA పోటీలు చెయ్యలేదు. కానీ 2024 లో ఇది ఖచ్చితంగా మారబోతుంది. లోకల్ రాజకీయ నాయకులు ఒత్తిడుల వల్ల కొంతమంది అభిమానులు ధైర్యం చేసి ముందుకు రాలేకపోతున్నారు.

టీం శతఘ్నిన్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీ పై పెట్టిన బాధ్యతను మీరు ఎంతవరకు నెరవేర్చి, స్టూడెంట్స్ కి అండగా నిలవగలుగుతున్నారు?
పవన్ కుమార్: ముందుగా అధ్యక్షులు మాపై పెట్టిన నమ్మకానికి చాలా సంతోషంగా ఉంది. నాది చాలా చిన్న వయసు, నాకు పదవి ఇచ్చినప్పుడు కూడా పవన్ కళ్యాణ్ గారు నన్ను అడిగారు నువ్వు ఏం చదువుతున్నావ్ అని, PG చేస్తున్నా సార్ అని చెప్పా, నవ్వారు, నువ్వు ఉన్నావా ఈ కమిటీలో అని. ఇలాగే కష్టపడు నీకు నేను అండగా ఉంటాను అని భుజం తట్టి చెప్పారు. దానికి తగ్గట్టే మేము జిల్లా కమిటీలు వేసాము. అలాగే ఆ జిల్లాల ప్రకారం గా ప్రతి కాలేజీలో కూడా కమిటీలు వేస్తున్నారు. అలాగే ఫ్యూచర్ లో కార్యాచరణ ఉంది, విద్యార్థుల సమస్యలపై, మాకు రామ్ తాలూరి సార్ మాట ఇచ్చారు పవన్ కళ్యాణ్ గారిని తీసుకువచ్చి విద్యార్థుల సమస్యల గురించి మీటింగ్ పెట్టిద్దామని. దీనికి కార్యాచరణ ఉంది, భవిష్యత్తులో మీరే చూస్తారు.

టీం శతఘ్నిన్యూస్: జనసేన పార్టీలో ఒక పదవిలో ఉన్న మీరు జనసేన ప్రజల్లోకి మరింత వెళ్లడానికి మీరు ఎటువంటి స్టెప్స్ తీసుకుంటారు?
పవన్ కుమార్: మేము లోకల్ గా ఉన్న సమస్యలను గుర్తిస్తున్నాం. వాళ్లలో ఉన్న చైతన్యం బయటకు తీసుకు వచ్చి, వారి చేతి లెటర్స్ రాయి పించి మన పార్టీ పరంగా ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై అధికారులను, రాజకీయ నాయకులను కలవడం జరుగుతున్నాయి. ఎవరికన్నా ఆపది ఉంటే జనసైనికులు అంతా కలిసి వారికి సహాయం చేయడం జరుగుతుంది. చాలా కార్యక్రమాలు చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్నాం. ప్రజాసమస్యలు అధికారుల దగ్గరికి తీసుకువెళ్లి వారిపై ఒత్తిడి తెచ్చి వాటి పరిష్కారాలు తీసుకొస్తున్నాం.



టీం శతఘ్నిన్యూస్: రాజకీయాల్లోకి చాలా మంది యువత ఆవేశంతో వస్తూ ఉంటారు, పవన్ కుమార్: అలా వచ్చిన యువత ఫెయిల్ అయ్యి వెళ్ళి పోతూ ఉంటారు, దీనికి కారణాలు చెప్పగలరా?
సరైన గైడెన్స్ లేక, గెలిచినా ఓడినా ఓపిక అనేది కచ్చితంగా ఉండాలి. ఇప్పుడు ఎవరో ఏదో అన్నారని వెన్ను చూపకూడదు, అధిష్టానం మాట పాటించాలి. ఇతర పార్టీల నుంచి ఒత్తిడులు తీసుకువచ్చినా ధైర్యంగా నిలబడాలి. కానీ జనసేన పార్టీలోకి వచ్చే చాలామంది కమిట్మెంట్తో వర్క్ చేస్తారు, డూ ఆర్ డై అనే ఉద్దేశంతోనే ఉంటారు. చాలామంది ఇది ఆవేశం తో ఉంటారు అనుకుంటారు కానీ తెలియకుండా ఎవరు రాజకీయాల్లోకి రారు. తెలంగాణలో ఉన్న చాలామంది పవన్ కళ్యాణ్ గారికి నిస్వార్థంగా పనిచేయాలనే ఉద్దేశంతో ఉన్నవారే. తెలంగాణలో కూడా జనసేన పార్టీ రోజు రోజుకి చాలా బలంగా తయారవుతుంది.

టీం శతఘ్నిన్యూస్: మీపై ఎప్పుడైనా ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఒత్తుడ్లు తీసుకొచ్చారా?
పవన్ కుమార్: మాకు ఇక్కడ ఐ.టి.సి ఫ్యాక్టరీ ఉంది, దాదాపుగా 50000 మంది పని చేస్తారు. గ్రామ పంచాయతీకి సంవత్సరానికి రెండు కోట్లు టాక్స్ కడతారు. ఇక్కడ కాలుష్యం విపరీతంగా ఉంటుంది, ఇప్పటికి ఇక్కడ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు, లోకల్ లో సామాన్య యువతకు కానీ ఎటువంటి ఉపాధి అవకాశాలు లేవు. ఈ విషయాన్ని నేను సర్పంచ్ గారి దృష్టికి తీసుకు వెళ్తే, మా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి అబ్బాయికి ఎందుకు అసలే చిన్న వయసు ఇప్పుడు ఎందుకు ఇలా మాట్లాడుతున్నాడు, మా అమ్మ చాలా బయపడి,బాధపడింది నాకు చెప్పింది, ఆ సమయంలో నేను ఖమ్మం వచ్చి చదువుకున్నాను. ఇప్పటికీ ఆ సమస్య గురించి సబ్జెక్ట్ తయారు చేస్తున్నాము, ఈ విషయం సార్ దృష్టికి తీసుకువెళ్లాలని.




టీం శతఘ్నిన్యూస్: జనసేన లో కమిటీల నియామకం తర్వాత ఆ కమిటీ సభ్యులు యాక్టివ్ గా లేకపోవడానికి గల కారణం?
పవన్ కుమార్: వాళ్ళు చేయవలసిన వరకు కచ్చితంగా పార్టీ కోసం పని చేస్తున్నారు. కొంచెం సమన్వయ లోపం వల్ల కూడా ఉంది, అది కూడా పూర్తిగా పోతే అందరం కలిసి మరింత క్షేత్రస్థాయిలో పార్టీ కోసం వర్క్ చేస్తాం.


టీం శతఘ్నిన్యూస్: మీరు జనసేన తరపున మీకు ఎటువంటి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నారు?

కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 06 ఫిబ్రవరి 2022





పవన్ కుమార్: మాకు ఏదైనా అయితే వెంటనే స్పందించి, గైడెన్స్ ఇచ్చేవాళ్ళు , శిక్షణా తరగతులు పెడితే బాగుంటుందని నా అభిప్రాయం. మేము దీనిలోని తక్కువ కాదు, చేయ్యాలని ఉంటుంది కానీ ఎక్కడో ఒక చిన్న అపోహతో డల్ అయిపోతున్నాం. మాకు మోటివేషన్ ఇచ్చేవాళ్ళు కావాలి, మేము ఏం చేసినా ఏ విధంగా ఫైట్ చేయ్యాలో సరైన గైడెన్స్ లేదు.

టీం శతఘ్నిన్యూస్: మీరు ఇప్పుడు జనసేనలో ఒక నాయకుడి స్థానంలో ఉన్నారు, అలాంటప్పుడు మీకు వేరే వాళ్ల సపోర్ట్ అవసరమా?
పవన్ కుమార్: వేరే వాళ్ళ సపోర్ట్ కాదు, నాయకుల నుంచి సపోర్ట్ కావాలి. పార్టీ అధిష్టానం నుంచి మాకు ఎంతో కొంత సపోర్ట్ ఉంటే ఏదైనా చేయాలని ఉంది,  నా దగ్గర అ డబ్బులు లేవు మాది చాలా మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన వాడిని. చెయ్యాలి అని ఉన్నా కానీ ఆర్థికంగా గాని సరైన గైడెన్స్ లేకపోవడం వల్ల. నేను ఇప్పటికీ ఇన్ని రోజులు ఈ స్థాయి దాకా వచ్చానంటే పెట్రోల్ బంక్ లో రోజు డిగ్రీ కాలేజీకి వెళ్లి 6-9 పార్ట్ టైం జాబ్ చేసుకుంటా, సైకిల్ యాత్ర కానీ , పార్టీ పరంగా ఏ ప్రోగ్రామ్స్ చేసినా నా సొంత డబ్బులతోనే అన్నీ చేశాను, ఎప్పుడూ ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదు. నేను మా ఇంటిలో వాళ్ళ డబ్బులు కూడా అడగను, సొంత డబ్బులతోనే ఇన్ని కార్యక్రమాలు చేశాను. ఇప్పుడు నేను వెళ్లి ఆవేశంగా పార్టీకి పని చేస్తాను, కానీ గైడెన్స్ లేకపోవడం వల్ల అది పార్టీకి నష్టం కలిగిస్తుంది, అది నాకు ఇష్టం లేదు. మాకు కేవలం పార్టీ గైడెన్స్ కావాలి, ఆర్థిక సహాయం కూడా మాకు అవసరం లేదు.

టీం శతఘ్నిన్యూస్: మీ వయసుకు మించి జనసేన లో జనసేన నేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీపై బాధ్యత పెట్టారు, దానిని మీరు నెరవేర్చడానికి మీ సాయశక్తులా కృషి చేస్తున్నారు. మీలా ఆలోచించే యువత జనసేన లో చాలామంది ఉన్నారు వారిని మీరు ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్లాలి అనుకుంటున్నారు?
పవన్ కుమార్: వాళ్ల భవిష్యత్తు కోసం, ఈరోజు వాళ్లు పనిచేస్తే రేపటి తరాన్ని మార్చే అవకాశం ఉంటుంది. రాజకీయం మీద అవగాహన తెచ్చుకుంటే రేపటి వ్యవస్థలో ఉండే లోటు పోటులు తెలుస్తాయి. రేపటి తరాలకు వారి అభివృద్ధి ఎలా చేయాలో ఒక అవగాహన ఉంటుంది.




టీం శతఘ్నిన్యూస్: రాబోయే తరాల్లో తెలంగాణలో జనసేన పార్టీ ఎలా ఉండబోతుంది?
పవన్ కుమార్: రాబోయే తరాల్లో తెలంగాణలో జనసేన పార్టీ చాలా బలంగా ఉండబోతుంది. కమిటీల నియామకం తరువాత జనసేన పార్టీ జనాల్లో మరింత చేరువవుతుంది. కాలేజీలు తెరిచాక విద్యార్థుల కమిటీల ద్వారా మరియు యువజన కమిటీలు, జిల్లా కమిటీలు కూడా నియమించారు. ప్రజా సమస్యలపై ఈ విద్యార్థి విభాగం కూడా పని చేస్తున్నాయి. అన్నివిధాల స్టూడెంట్స్ వింగ్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుంది. ఖమ్మం జిల్లా నుంచి రాంగ్ తాలూరి సార్ కూడా నాకు చాలా సపోర్ట్ చేస్తున్నారు.

టీం శతఘ్నిన్యూస్: జనసేన పార్టీ ఆశయాలను జనంలోకి మరింత చేరువ చేయడానికి మీరు ఇంకా కష్టపడాల్సి ఉంటుంది, 2024 లో జనసేన ఏ స్థాయిలో ఉంటుందని మీరు భావిస్తున్నారు?
పవన్ కుమార్: నేను PG పూర్తి చేసినప్పటికీ జాబ్ చెయ్యట్లేదు ఎందుకంటే ఒకవేళ నేను జాబ్ చేస్తే జనసేన పార్టీకి పూర్తిస్థాయిలో వర్క్ చేయలేనని, పార్టీ మీటింగ్ కి కానీ పూర్తిగా ఎటెండ్ అవ్వలేనని. 2024 వరకు జనసేన పార్టీ కోసమే పూర్తి స్థాయిలో పని చేస్తాము. పార్టీ కార్యాచరణని పాటిస్తూ దానికి తగ్గట్టు పనిచేయాలని కోరుకుంటున్నాను.

టీం శతఘ్నిన్యూస్: మీరు రామ్ తాలూరి గారిని, శంకర్ గౌడ్ గారిని చూసి ఎందుకు ఇన్స్పైర్ అవుతున్నారు?
పవన్ కుమార్: వాళ్లలో ఉన్న క్రమశిక్షణ. వారు ఎప్పుడు పవన్ కళ్యాణ్ గారితో ఉన్న వారు పాటించే క్రమశిక్షణ, మాట్లాడే విధానం చాలా బాగుంటుంది, వాళ్ల ద్వారా చాలా నేర్చుకోవచ్చు. అలా ఉంది కాబట్టే ఇప్పటికీ తెలంగాణలో పార్టీ పరంగా ఎటువంటి సమస్యలు లేక ముందుకు వెళుతుంది.

టీం శతఘ్నిన్యూస్: రామ్ సార్ మరియు శంకర్ గౌడ్ సార్ వెనకాల పవన్ కళ్యాణ్ సార్ ఉన్నారనే ఉద్దేశంతో వాళ్ళు ముందుకు వెళ్తారు, అలాగే మీరు కూడా ఆ ఉద్దేశంతోనే ముందుకు వెళ్తున్నారు?
పవన్ కుమార్: అవునండి. నాకు రామ్ సార్ జాబ్ ఇప్పిస్తాను అన్నారు, సార్ నన్ను ఇంటర్ నుంచి చూస్తున్నారు, నా కమిట్మెంట్ చూసి చిన్న వయసులోనే ఇలా చేస్తున్నావు అని అన్నారు. నా ఫ్యామిలీ గురించి అడిగారు, నాకు నాన్నగారు లేరు, అమ్మ గృహిణి, అన్నయ్య జాబ్ చేస్తున్నాడు అని చెప్పగానే పవన్ నా దగ్గరికి వచ్చి జాబ్ చేసుకో హైదరాబాద్ లో అన్నారు , కానీ నేనే వెళ్లలేదు. కేవలం పవన్ కళ్యాణ్ గారికి ఫుల్ ఫ్లెక్సిబుల్గా వర్క్ చేయాలనే ఉద్దేశంతో ఎటువంటి జాబ్ చెయ్యట్లేదు. మీ శతఘ్ని న్యూస్ ద్వారా నేను రామ్ సార్ ని మరియు శంకర్ గౌడ్ సార్ ని ఒకటే కోరుకుంటున్నాను, నాకు డబ్బులు వద్దు జీతం వద్దు, నన్ను వాళ్ల దగ్గర ఉంచుకోండి అని చెప్తున్నాను అంతే. మా అబ్బాయికి ఏమైనా ప్రాబ్లం లేదని మా అమ్మతో బాండ్ పేపర్ మీద సంతకం చేసి ఇస్తాను. నా దగ్గర డబ్బు లేదు కానీ పార్టీ కోసం పూర్తిస్థాయిలో పనిచేసే శక్తి ఉంది జనసైనికులు ఉపయోగించుకోండి అని అడుగుతున్నాను. సమయం వచ్చే వరకూ వేచి ఉండండి అని చెప్తున్నారు, ఈరోజు శతాగ్ని న్యూస్ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను, పార్టీ కోసం పని చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను తెలంగాణ అయినా ఆంధ్ర అయినా, నాకు అన్నం పెడితే చాలు అది కూడా కేవలం బ్రతకడానికి.

టీం శతఘ్నిన్యూస్: జనసేన పార్టీలో ఎవరైనా ఏమైనా కార్యక్రమం చేయాలంటే వారి సొంత డబ్బులతో చేయాలి, జనసేన ఇతర పార్టీలల కాదు, దీనికి మీ వివరణ?
పవన్ కుమార్: అవును, జనసేన పార్టీలో ఎటువంటి కార్యక్రమం చేసిన మా సొంత డబ్బులతోనే చేయాలి. మేమే కాదు జనసైనికులు, వీర మహిళలలైన అంతే. తెలంగాణలో మమ్మల్ని ఎంతో మంది హేళన చేసే వాళ్ళు ఉన్నారు, పార్టీ లేనప్పుడు ఎందుకు ఇవన్నీ ఉత్సాహపరిచేయడం అని, ఇప్పుడు ఇలానే ఉంటుంది తర్వాత ఇబ్బందులు పడతారు అని చెప్తుంటారు.

టీం శతఘ్నిన్యూస్: జనసేన శతఘ్ని న్యూస్ ని ముగ్గురు జనసైనికులు నడుపుతున్నారు, కేవలం మీలాంటి జనసైనికులు పార్టీ కోసం ఎంత బలంగా నిలబడుతున్నారో వారిని వెలుగులోకి తీసుకురావడమే ధ్యేయంగా పని చేస్తున్నారు . శతాగ్ని న్యూస్ గురించి మీ అభిప్రాయం తెలియజేయండి.
పవన్ కుమార్: ఇది చాలా అభినందించదగ్గ విషయం. జనసేన పార్టీకి సొంత న్యూస్ ఛానల్ గాని, న్యూస్ పేపర్ గాని లేదు , ఈ శతాఘ్ని న్యూస్ ని స్టార్ట్ చేయాలనే ఆలోచనకి ముందుగా అభినందనలు. మాలాంటి సామాన్యులని కూడా ఇంటర్వ్యూ చేశారు అంటే , అది శతఘ్ని న్యూస్ ఏ మమ్మల్ని గుర్తించింది. మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఫ్యూచర్ లో మెగా ఫ్యామిలీ తరుపున కానీ, జనసేన పార్టీ తరపున గాని ఏమైనా న్యూస్ ఛానల్ స్టార్ట్ చేస్తే కచ్చితంగా శతఘ్ని టీమ్ న్యూస్ మెంబర్స్ కీలక పొజిషన్స్ లో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



